క్లుప్తంగా

ఎంపీపీ ఇంట బాలినేని తేనీటి విందు


ఎంపీపీ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బాలినేని, మేయర్ గంగాడ సుజాత

నాగులుప్పలపాడు: ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి గృహానికి ఒంగోలు శాసనసభ్యులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి విచ్చేశారు. గురువారం ఒంగోలు రెవెన్యూ కాలనీలోని ఎంపీపీ ఇంటికి విచ్చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలకు ఎంపీపీ దంపతులు అంజమ్మ కృష్ణారెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం అల్పాహారం, తేనీరు సేవించి వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. మహిళా నాయకులు బైరెడ్డి అరుణ తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి

ఒంగోలు సబర్బన్: నగరంలోని 37వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సచివాలయంల అడ్మిన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాలినేని సచివాలయ భవనం ఆధునికీకరణ, ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలు నగర పాలక సంస్థ సాధారణ నిధులను కేటాయించినట్లు చెప్పారు. మేయర్ గంగాడ సుజాత, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణు గోపాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, తమ్మినేని మాధవి, బైరెడ్డి అరుణ పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా ర్యాలీకి తరలిన ట్రాక్టర్లు


నాగులుప్పలపాడు నుంచి వెళుతున్న ట్రాక్టర్లు

నాగులుప్పలపాడు: ఢిల్లీ కేంద్రంగా ఏడాది పాటు జరిగిన రైతాంగ పోరాటంతో దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆలిండియా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ట్రాక్టర్ల ర్యాలీలు జరిగాయి. దీనికి నాగులుప్పలపాడు మండలం నుంచి అధిక సంఖ్యలో వాహనాలు తరలినట్లు రైతు సంఘం నాయకులు జయంత్ బాబు తెలిపారు.

గుండెపోటుతో వీఆర్వో మృతి



నాగులుప్పలపాడు: గుండెపోటుతో వీఆర్వో మృతి చెందిన సంఘటన గురువారం వేకువజామున చోటు చేసుకుంది. కండ్లగుంట సచివాలయంలో గ్రేడ్-2 వీఆర్వోగా పనిచేస్తున్న పాలపర్తి కాంతారావు (47) బుధవారం విధులకు హాజరయ్యారు. ఈ క్రమంలో గురువారం వేకువజామున ఒక్క సారిగా గుండెల్లో తీవ్రమైన నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు సమీపంలోని డాక్టర్ దగ్గరకు తీసుకెళుతుండగా మృతి చెందారు. కండ్లగుంట, ఒమ్మెవరం సర్పంచ్‌లు పల్లెర్ల అంజిరెడ్డి, పాలపర్తి బాలకోటితో పాటు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్ రెడ్డి, జయలక్ష్మి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తంఆర్థిక సాయం అందజేశారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు


ఒంగోలు: మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి


సంతనూతలపాడు ట్రిపుల్ ఐటీ కాలేజీలో బహుమతులందిస్తున్న కాలేజీ డైరెక్టర్ జయరామిరెడ్డి


మిలిటరీ క్యాంటీన్ వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న డాక్టర్ జీవన్ చిడితోటి


చీమకుర్తి: ప్రశంసపత్రం అందుకుంటున్న మారం వెంకారెడ్డి

ఒంగోలు: నియోజవర్గంలో గురువారం గణతంత్ర వేడుకల సంబరాలు అంబరాన్ని తాకాయి. స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో గురువారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. గ్రూప్ ఆఫ్ కాలేజీల చైర్మన్ శిద్దా వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యదర్శి శిద్దా హనుమంతరావు, కోశాధికారి శిద్దా భరత్, గౌరవ చైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్ పాల్గొన్నారు.

చట్టం ముందు అంతా సమానం

ఒంగోలు: చట్టం ముందు అంతా సమానమేనని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి అన్నారు. గురువారం స్థానిక జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి మాట్లాడుతూ రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి సమాన అవకాశాలు కల్పించిందన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తులు ఆర్.శివకుమార్, ఎం.సోమశేఖర్, ఆర్. శరత్‌బాబు, డి.అమ్మన్నరాజా, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు కె.సత్యకుమారి, ఎస్.జయలక్ష్మి, కె.శ్యాంబాబు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోకనకొండ శ్రీనివాసరావు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మిలిటరీ క్యాంటీన్ వద్ద..

ఒంగోలు: స్థానిక మిలిటరీ క్యాంటీన్ వద్ద 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ జీవన్ చిడితోటి హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను, దేశభద్రతకు సైనికులు చేస్తున్న కృషిని అభినందించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలపాటి వెంకటేశ్వర్లు, మిలిటరీ క్యాంటీన్ మేనేజర్ గుమ్మడి వెంకట్రావు, మండవ వెంకటేశ్వర్లు, సీసీకేఆర్ వెంకటేశ్వర్లు, చీమకుర్తి సుబ్బారావు, దశరథరామారావు పాల్గొన్నారు.

ఒంగోలు: బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో 74వ గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. సంస్థ చైర్మన్ డాక్టర్ న్యామతుల్లాభాషా జాతీయ జెండాను ఎగురవేశారు. ఎండీ డాక్టర్ షేక్ తాహూరా మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల అంతా నిబద్ధతతో ఉండాలన్నారు. కోర్సు కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ అఖిల్, రాఘవ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కొత్తపట్నం: ఎంపీడీవో పి.సుజాత, తహసీల్దార్ కార్యాలయంలో బి.రమణారావు, పోలీస్ స్టేషన్ రైటర్ అశోక్, మెరైన్ పోలీస్‌స్టేషన్ సీఐ కట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని వక్తలు వివరించారు. మహాత్మ గాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్, సాయితేజ, స్కౌట్ మాస్టర్ శేషారావు, 15 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఒంగోలు రూరల్: స్థానిక ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఒంగోలు ఎంపీపీ పల్లప్రోలు మలిఖార్జునరెడ్డి, తహసీల్దార్ పసుపులేటి మురళి ప్రసంగించారు. ఒంగోలు ఏఓ కార్యాలయంలో కిశోర్‌బాబు, ఎంపీఈఓలు ఆదమూర్తి, రామకృష్ణారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. పలు హైస్కూళ్లలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.


జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న శిద్దా వెంకటేశ్వరరావు

మద్దిపాడు: ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, డాక్టర్ మానస, ఆనందమోహన్‌లు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ శ్రీరామ్ జెండా వందనం చేశారు. ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు, మండల అధ్యక్షుడు మండవ అప్పారావు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా పలు కార్యాలయాలు, పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు.

సేవా కార్యక్రమాలతో గుర్తింపు

చీమకుర్తి: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, యోగివేమన రెడ్ల సత్రం అధ్యక్షుడు మారం వెంకారెడ్డి గురువారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికగర్గ్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. వెంకారెడ్డి మాట్లాడుతూ సేవాకార్యక్రమాలను ఇంకా కొనసాగించేందుకు ప్రోత్సాహం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు.

చీమకుర్తి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. సంతనూతలపాడులోని ట్రిపుల్ ఐటీ కాలేజీలో డైరెక్టర్ ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డి ఆధ్వర్యంలో దేశ చిత్రపటాన్ని విద్యార్థులు అలంకరించారు. క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి జయరామిరెడ్డి బహుమతులను అందించారు. సంతనూతలపాడు బస్టాండ్, ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చీమకుర్తిలోని గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.జయ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు.

నాగులుప్పలపాడు: మహనీయుల పోరాటం, త్యాగాల వలనే ఈ రోజు ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత జీవనం సాగిస్తున్నామని నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో ఏ.వి.కుమారి జెండా ఆవిష్కరించారు. వినోదరాయునిపాలెం సర్పంచ్ ఘట్టమనేని అశోక్, మట్టిగుంటలో సర్పంచ్ పాలేరు అనీలా జెండా ఆవిష్కరించారు. ఉప్పుగుండూరు పార్కులో ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, కొంజేటి సురేష్, తెలగతోటి శ్యామ్యూల్ జెండా ఆవిష్కరణ చేశారు. వాసవి క్లబ్, షటిల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ విజేతలకు బహుమతులు అందజేశారు. సరస్వతి హైస్కూలులో చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది.

ఒంగోలు: స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి పతాకావిష్కరణ చేశారు. దేశభక్తి గేయాలకు నృత్యాలు చేసి అందరినీ అలరించారు.


జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి


కొత్తపట్నంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సుజాత


నాగులుప్పలపాడు: గణతంత్ర వేడుకల్లో చిన్నారుల వేషధారణ


మద్దిపాడు: ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, నేతలు


చీమకుర్తి గురుకుల బాలికలు


ఒంగోలు: పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నృత్యరూపకం


ఒంగోలు: క్లాత్ ఫ్లెక్సీలతో ఏర్పాటు చేసిన స్టాల్స్


దేశ భక్తి గీతానికి డాన్స్ వేస్తున్న శ్రీసూర్య స్కూల్ విద్యార్థులు


డ్రీమ్స్ స్కూల్ విద్యార్థిని

52 మందికి ప్రశంస పత్రాలు

ఒంగోలు సబర్బన్: నగర పాలక సంస్థ కార్యాలయంలో 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కమిషనర్ ముప్పూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విధుల్లో మంచి ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని కమిషనర్ సన్మానించారు. మొత్తం 52 మందిని శాలువాలతో సత్కరించి, ప్రశంస పత్రాలు అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఏసీపీ కేవీ వెంకటేశ్వర్లు, శానిటరీ సూపర్‌వైజర్ ఎస్.పిచ్చయ్య, డీఈ పద్మజ, మెప్మా అధికారి డిసిహెచ్ కొండయ్యతో పాటు పలువురున్నారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. మెప్మా ఆర్పీలు, సిబ్బంది వేసిన కోలాటం అందరినీ అలరించింది.


పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఒంగోలు నగర పాలక సంస్థ స్టాల్


అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులును సత్కరిస్తున్న నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు


ఏసీపీ కేవీ వెంకటేశ్వర్లుకు..


ప్రశంస పత్రాలు అందుకున్న మెప్మా ఆర్పీలు, మెప్మా అధికారి డీసీహెచ్ కొండయ్యతో కమిషనర్ వెంకటేశ్వరరావు


మెప్మా అధికారి డీసీహెచ్ కొండయ్యకు..

ఉత్తమ విద్యుత్ డీఈఈగా మోహన్

ఒంగోలు సబర్బన్: విద్యుత్ శాఖలో ఉత్తమ డీఈఈగా ఒంగోలు రూరల్-2 సబ్ డివిజన్ డీఈఈ రాయపూడి మోహన రావు ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలో గురువారం జరిగిన కార్యక్రమంలో మోహన రావును ఘనంగా సన్మానించారు. ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మా జనార్దన రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.


సీఎండీ పద్మా జనార్దన రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న డీఈఈ మోహన రావు